క్లుప్తంగా

బీజేపీలో చేరిక



బీజేపీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎంపీ ఈటల రాజేందర్

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని 9వ వార్డు ప్రకాశ్‌నగర్‌కు చెందిన యువకులు బుధవారం నల్లగొండలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈటల రాజేందర్ సూచించారు. బీజేపీలో చేరిన వారిలో ప్రకాశ్‌నగర్‌కు చెందిన అయిల శ్రీనివాస్‌గౌడ్, సంకబుడ్డి వెంకటయ్య, చిత్రియాల రమేష్, సుంకరి సాయి, కుక్కడాల నరేష్, ఎం.సెవన్‌హిల్స్ ఉన్నారు. వారి వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, పురుషోత్తంరెడ్డి, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, తదితరులున్నారు.

స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు



స్పీడ్ బ్రేకర్లను పరిశీలిస్తున్న ఎస్‌ఐ

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపంలో పెండ్లిపాకల ఎక్స్ రోడ్డు వద్ద స్థానిక ఎస్‌ఐ రామ్మూర్తి వేగ నియంత్రణకు స్పీడ్ బ్రేకర్లను బుధవారం రోజు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండ్లిపాకల ఎక్స్ రోడ్డు వద్ద ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని కోరారు.

అర్హులందరికీ రుణమాఫీ



తోపుచర్లలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏడీఏ దేవ్‌సింగ్

వేములపల్లి (మాడ్గులపల్లి) : అర్హులందరికీ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలో రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. మండలంలో క్రాప్ లోన్ ఉండి రేషన్‌కార్డు లేక పంట రుణమాఫీ కాని రైతు కుటుంబ సభ్యుల నిర్ధారణ కోసం రైతు రుణమాఫీ యాప్ ద్వారా వివరాలు నమోదు చేయబడుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏవో శివరాంకుమార్, ఏఈవోలు పార్వతి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఉమాదేవి

పెద్దవూర: సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ ఉమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని పోతునూరు గ్రామ పంచాయతీని సందర్శించారు. వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్, వన నర్సరీలను పరిశీలించారు. పిచ్చిమొక్కలను తొలగించాలని, విరివిగా మొక్కలు నాటించాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులచే పాఠాలు చదివించారు. ఆమె వెంట పాఠశాల హెచ్‌ఎం వెంకట్రాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

డిండి: సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 13న మండల కేంద్రంలో నిర్వహించే సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కనకాచారి బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

గణేశ్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

నల్లగొండ క్రైం: గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండలోని పోలీస్ ఆడిటోరియంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, శాంతి సంఘం సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా పోలీసులు కేటాయించిన మార్గంలో వెళ్లాలన్నారు. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పట్టణ కేంద్రంలోని వల్లభరావు చెరువులో 10 ఫీట్ల లోపు విగ్రహాల నిమజ్జనం, 10 ఫీట్ల పైబడిన విగ్రహాలు 14 మైలు వద్ద నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

గుర్రంపోడు అభివృద్ధికి అడుగులు

- రూ.4కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం
- మండల కేంద్రంలో జంక్షన్ ఏర్పాటు
- నాంపల్లి రోడ్డులో డివైడర్ కూడా..



గుర్రంపోడులో సర్వే చేస్తున్న ఆర్‌అండ్‌బీ అధికారులు

గుర్రంపోడు : మండలకేంద్రానికి ఎట్టకేలకు మహర్దశ పట్టనుంది. మండలకేంద్రంలో ప్రధాన రహదారుల వెంట డ్రెయినేజీల నిర్మాణాలు లేక రోడ్లపైనే మురుగునీటితోపాటు వర్షపు నీరు నిల్వ ఉంటుండంతో కాంగ్రెస్ నాయకులు ఇటీవల మాజీ మంత్రి జానారెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లారు. దీంతో జానారెడ్డి ఫోన్ ద్వారా ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి ఈ మేరకు ఆర్‌అండ్‌బీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సర్వే చేసిన అధికారులు రూ.4 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. మండల కేంద్రంలో జంక్షన్‌తోపాటు నాంపల్లి రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్ల దూరం లోపల డ్రెయినేజీ నిర్మాణాన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వరకు కిలోమీటరు దూరం వరకు చేపట్టనున్నారు. ప్రస్తుతం పది ఫీట్ల వెడల్పు ఉన్న రోడ్డును 14 ఫీట్లకు విస్తరించి మధ్యలో డివైడర్‌ను నిర్మించనున్నారు. నల్లగొండ – దేవరకొండ రోడ్డును త్వరలో నేషనల్ హైవేగా చేపట్టనున్నందున అప్పుడు డ్రెయినేజీల నిర్మాణం జరుగుతుందని పేర్కొంటున్నారు. నాంపల్లి రోడ్డులో విస్తరణ, డ్రెయినేజీల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరు కావల్సి ఉందని ఆర్ అండ్‌బీ ఏఈ అనిత తెలిపారు.

సమస్యలు తీరనున్నాయి.



మండలకేంద్రం రూపురేఖలు మారేలా జంక్షన్, డ్రెయినేజీల నిర్మాణాలు, విస్తరణలకు తాము కోరగానే స్పందించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు. సత్వరమే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. దశాబ్దాల కాలం నుంచి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య తీరనుంది.
– షేక్ మస్రత్ సయ్యద్‌మియా, మాజీ సర్పంచ్



ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చిత్రంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కతో చర్చిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి



డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మిర్యాలగూడ టౌన్ : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని కౌన్సిలర్‌లు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చల్లా నాగమ్మవెంకన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నజీమాబేగం అన్నారు. బుధవారం పట్టణంలోని ఈదులగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు బిఎం నాయుడు, అంగన్‌వాడీ టీచర్లు బొందు పార్వతి, రామాంజమ్మ, లలితమ్మ, రజిత, పార్వతమ్మ తదితరులున్నారు.

విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

దేవరకొండ: గర్భిణులు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని దేవరకొండ సీడీపీఓ చంద్రకళ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించిన మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందడంతో పాటు రోగాల బారిన పడకుండా ఉండవచ్చని తెలిపారు. అనంతరం పప్పుదినుసులు, కూరగాయల్లో ఉన్న పౌష్టిక విలువలపై అవగాహన కల్పించి గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీడీపీవోలు అనురాధ,ఖతీజాబేగం,సెక్టార్ సూపర్‌వైజర్లు,తదితరులున్నారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక



అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న నాయకులు

పెద్దవూర: పీఆర్‌టీయూ మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన అధ్యక్షుడిగా దండ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శిగ మహేష్‌గౌడ్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఇరుమాది పాపిరెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలిగా మెట్ల రూపారెడ్డి, కార్యదర్శిగా గోపాల్, మహిళా కార్యదర్శిగా కుంభ పార్వతి లు ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వడ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా బాధ్యులు మేదరి దేవేందర్, కోరె సుదర్శన్, శైలేష్, బాలునాయక్, హరికృష్ణ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

హాలియా : పట్టణంలోని 12వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల సోమయ్య తల్లి అనసూర్య అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి పట్టణంలోని బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో నకిరేకంటి సైదులు మాదిగ, కోటి, నరేందర్ ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

గుర్రంపోడు : క్రీడలు మానసికోల్లాసాన్ని కల్గిస్తాయని మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో తెలంగాణా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గిస్తాయని, విద్యార్థుల్లో స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయని అన్నారు. మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి 250 మంది విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. అండర్ 14, అండర్ 17 విభాగాల్లో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలకు పది వేల రూపాయలు విరాళం అందించిన మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్‌ను ఎంఈఓ తరి రాము, పీడీలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాము, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎ. అపర్ణ, హెచ్‌ఎం మంగ్యానాయక్ పాల్గొన్నారు.



మండల స్థాయి స్కూల్ గేమ్స్‌ను ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీటీసీ రవికుమార్

బీసీ కులగణన చేపట్టాలని ర్యాలీ

మిర్యాలగూడ టౌన్ : బీసీ కుల గణనను చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పలువురు బీసీ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నేతలు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా బీసీ కుల గణనను చేపట్టి, 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీలందరు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకునేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోల సైదులు, బంటు కవిత, కె.సురేష్ యాదవ్, దాసరాజు జయరాజు, మురళియాదవ్, ఈశ్వరాచారి, వెంకటేశ్వర్లు, బిరమ్మ ఉన్నారు.



మాట్లాడుతున్న బీసీ సంఘాల నాయకులు

వరద బాధితులకు సహాయం.. అభినందనీయం



ఖమ్మం జిల్లాకు తీసుకెళ్తున్న సరుకుల వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీడీఓ

మిర్యాలగూడ టౌన్ : వరద బాధితులకు సహాయం అందించడం అభినందనీయమని ఎంపీడీఓ శేషగిరి శర్మ అన్నారు. మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు బండారు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వరద బాధితులకు సమకూర్చిన సరుకులను ఖమ్మంకు తరలించేందుకు బుధవారం ఆయన జెండాను ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడు ఆనంద్‌పాల్, సిల్వీ, ఉపాధ్యక్షుడు యాకోబు, కార్యదర్శి ఎస్ క్రీస్తుదాసు, డేవిడ్‌రాజు, జాన్సన్, చక్రవర్తి, ఉదయ్, దావీద్‌వ యోహోన, నేహేమ్య, కృష్ణ, ఎంపీవో రమేష్, ఏపీవో కళావతి, పురుషోత్తం తదితరులున్నారు.

వినాయక మండపం వద్ద అన్నదానం



ఎర్రనామ్ కాలనీలో అన్నదానం చేస్తున్న దాతలు

మిర్యాలగూడ: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దామరచర్ల మండలంలోని ఎర్రనామ్ కాలనీలో బుధవారం కొండారపు వీర సైదులు, కొండారపు నాగేశ్వర్‌రావు, కొండారపు శ్రీనివాస్‌లు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు సోము సైదిరెడ్డి, లక్ష్మీబాల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గుగులోతు వీరబాబు, కందుల నాగిరెడ్డి, రఫీ, అజ్మీరా, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో దీపోత్సవం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణం గాంధీనగర్‌లోని వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వినాయక మండపం వద్ద 1008 దిపాలను వెలిగించారు. కార్యక్రమంలో పడాల శివ, వి. శ్రీనివాస్, కె. దొరబాబు, కృష్ణ, త్రిమూర్తులు, శ్రీను, కొండల్‌రావు తదితరులున్నారు

ముత్తిరెడ్డికుంటలో మహా అన్నదానం

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని ముత్తిరెడ్డికుంటలో మార్కండేయ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం లడ్డూ వేలం పాటను 20.016 రూపాయలకు నాగరాజు దక్కించుకున్నాడు. అనంతరం స్థానిక కౌన్సిలర్ పత్తిపాటి సంజాతనవాబు సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



గాంధీనగర్‌లో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

పెద్దవూర: హైదరాబాద్‌లోని కోఠి మహిళా యూనివర్సిటీకి తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకుగాను బుధవారం మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రజక సంఘం యూత్ అధ్యక్షుడు ఊరె శేఖర్, నాయకులు మల్లిఖార్జున్, బొడ్డు శంకర్, వెంకన్న, రేబెల్లి ఎల్లేష్, బొడ్డు బాలు, అంజయ్య, వాసువేణి, సైదయ్య, రఘు, చిన్ని, మురళి, రాఖీ పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

హాలియా : ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం పోషణమాసం కార్యక్రమం నిర్వహిస్తుందని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమనరేందర్‌రెడ్డి, టీడబ్ల్యూఓ అధికారి సుక్కబాయి అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా బుధవారం హాలియా పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పిల్లల్లో పౌష్టికాహారం లోపాన్ని నివారించేందుకు మహిళల ఆరోగ్యంపై శ్రద్ధ చూపేందుకు ప్రభుత్వం పోషణమాసాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ప్రధానంగా గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారులు, కిశోర బాలికలు పౌష్టికాహారం లోపం వల్లే అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పుట్టిన బిడ్డలకు తల్లిపాల ప్రాముఖ్యత, పిల్లల ఎత్తు బరువు పోషణస్థాయి గురించి మహిళలకు వివరించారు. సీడీపీఓ ఉదయశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, తహసీల్దార్ జయశ్రీ, పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ, ఏసీడీపీఓ సువర్ణ, సూపర్ వైజర్లు రమాదేవి, సరిత, అంగన్‌వాడీ టీచర్స్ ఉన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనుపమ

అవంతీపురం గణనాథుడికి ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ: మండలంలోని అవంతీపురం కొండపై కొలువుదీరిన వరసిద్ధి వినాయకుని ఆలయంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బుధవారం బొప్పని రామకోటేశ్వర్‌రావు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదవ రోజు జరిగిన పూజా కార్యక్రమం అనంతరం బొప్పన రత్నగిరిరావు ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో తుమ్మల సత్యనారాయణచౌదరి, పద్మ, సుధీర్‌బాబు, రవి, లక్ష్మణ్, వీరయ్య, భరత్, గోపి, సైదులు, అభిలాష్, కిశోర్, పద్మ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

కొండమల్లేపల్లి : మండల పరిధిలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని కొనసాగించడానికి పెండ్లిపాకల చెరువును స్థానిక ఎంపీడీఓ రాంరెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ ప్రశాంత్‌కుమార్, ఎస్‌ఐ రామ్మూర్తితో కలిసి పరిశీలించారు. చెరువు అనుకూలంగా లేదని అధికారులు తేల్చారు.



గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న భక్తులు



పెండ్లిపాకల చెరువును పరిశీలిస్తున్న అధికారులు

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- డీసీహెచ్ఎస్ మాతృనాయక్



రోగులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ మాతృనాయక్

దేవరకొండ: ప్రభుత్వ ఆసుపత్రుల్లో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీసీహెచ్ఎస్ మాతృనాయక్ హెచ్చరించారు. బుధవారం దేవరకొండ ప్రాంతీయ ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. వార్డుల్లో తిరిగి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అందిస్తున్న సమయంలో భోజనం ఎలా ఉంది.. అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రక్త నిల్వలపై ఆరా తీశారు. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఎవరైనా డబ్బులు అడిగితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఇటీవల స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శిశువు మృతి చెందిన ఘటన నేపథ్యంలో కాంట్రాక్ట్ వైద్యుడికి మెమో జారీ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ మంగ్తానాయక్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి



ఆస్పత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా మాస్ మీడియా అధికారి తిరుపతిరెడ్డి

దేవరకొండ: ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని జిల్లా మాస్ మీడియా అధికారి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు, సర్టిఫికెట్లు పరిశీలించి పలు ల్యాబ్‌లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న సేవలు, ఓపీ, ఇతర వివరాలను తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని సూచించారు. అర్హతలకు మించి వైద్యం అందించకూడదన్నారు. అంతకు ముందు ఇటీవల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శిశువు మృతి చెందిన ఘటనపై ఆయన ఆరా తీశారు. సదరు ఆసుపత్రికి నోటీసు అందజేసి శిశువు మృతికి గల కారణాలు అడిగి తెలుసున్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

చందంపేట: సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా మాస్ మీడియా అధికారి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పోలేపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్‌సెంటర్‌ను సందర్శించి మాట్లాడారు. పల్లెప్రకృతి వనం పక్కనే మెడిసిన్ వ్యర్థాలను వేయడం సరికాదని అన్నారు. ఎప్పటికప్పుడు మెడిసిన్ వ్యర్థాలను డిస్పోజల్ చేయాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి చందులాల్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి

చిట్యాల: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా బుధవారం చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అమర వీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లింల మధ్య ఘర్షణగా వక్రీకరించే ప్రయత్నం బీజేపీ చేస్తోందని ఆరోపించారు. అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు అంజయ్యచారి, పబ్బు వీరాస్వామి, బలుగూరి నర్సింహ, వెంకటేశ్వర్లు, గురిజ రామచంద్రం పాల్గొన్నారు.

సదుపాయాల కల్పనకు కృషి



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ: నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు, తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు.బుధవారం పట్టణంలోని పలు కాలనీల్లో 100కేవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాల్టీల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ అందించాలన్న సంకల్పంతో రెండు 100కేవి ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్‌అలీ,పున్న వెంకటేశ్వర్లు,వడ్త్య దేవేందర్,వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

చిరు వ్యాపారులు పరిశుభ్రత పాటించాలి

నల్లగొండ టూటౌన్: ఆహార పదార్థాల చిరు వ్యాపారులు పరిశుభ్రత పాటించాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చిరు వ్యాపారులు, మాంసం విక్రయదారులతో బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్ల వెంట బండ్లు పెట్టి ఆహార పదార్థాలు విక్రయించేవారు ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో విద్యార్థుల్లో క్రమశిక్షణ

త్రిపురారం : ఎన్‌సీసీతో విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందని ఆర్మీ కమాండ్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కంపాసాగర్ టీఎస్ మోడల్ స్కూల్‌లో ఎన్‌సీసీ క్యాంప్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మాధవరావు, జగన్నాథం, హరిమిత్ సింగ్, ప్రిన్సిపాల్ భూరుగు నిర్మల, ఎన్‌సీసీ ఎన్ ఎస్ఓ నగార రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎన్‌సీసీ అధికారులు